Process Safety Beacon
Messages for Manufacturing Personnel
www.aiche.org/ccps/process-safety-beacon

An AIChE Technology Alliance
CCPS Center for Chemical Process Safety
aiche.org/ccps

This issue sponsored by
DEKRA
www.dekra.us/process-safety

# హ్యాండ్ శానిటైజర్ వలన ఇంటి వద్ద మరియు పని ప్రదేశంలో ఎదురయ్యే ప్రమాదాలు

సెప్టెంబర్ 2020



**శానిటైజర్ ద్వారా మంటలు వ్యాపించి కాలిన గాయాలు**

ఒక ఉద్యోగి ఆల్కహాల్ బేస్డ్ శానిటైజర్ కోవిడ్-2019 జాగ్రత్తలలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతకై వినియోగించాడు.

దానిని చేతులకు రాసుకున్నాడు, ఆ శానిటైజర్ పూర్తిగా ఆరకుండానే, ఆ ఉద్యోగి స్టాటిక్ కరెంటుతో ఉన్న లోహపు ఉపరితలాన్ని ముట్టుకున్నాడు. ఇది మంటలను కలుగచేయుటకు కారణమైనది. నిప్పురవ్వలు రాజుకుని శానిటైజర్ మండుట ప్రారంభించింది, చేతిపై మంటలు కనపడలేదు కానీ బొబ్బలు ఎక్కాయి. ఉద్యోగి నిప్పును ఆర్పకలిగాడు కానీ అప్పటికే అతని చేతికి 1వ మరియు 2వ డిగ్రీ కాలిన గాయలు ఏర్పడ్డాయి.
రిఫరెన్స్:- అంతర్జాతీయ ఆయిల్ మరియు గ్యాస్ అసోసియేషన్ (ఐ.ఒ.జి.పి) అలెర్ట్ 314 ఐఒజిపి సేఫ్టీ (https://safetyzone.iogp.org/).

కొందరు వ్యక్తులు శానిటైజర్ చేతులకు రాసుకుని వెంటనే సిగరెట్టు అంటిస్తుండగా, మంటలు చెలరేగి చేతులు కాలిన సంఘటనలు కూడా కొన్ని వచ్చాయి.

## మీకు తెలుసా?

- కొన్ని చేతి శానిటైజర్స్ ఆల్కహాల్ బేస్‌తో తయారవుతాయి మరియు మండే స్వభావం కలిగి తక్కువ ఫ్లాష్ పాయింట్స్ 62 నుండి $80^0$ ఫారెన్ హీట్ డిగ్రీలు (16.6 నుండి $26.7^0$ సెం.గ్రే) కలిగి ఉంటుంది. కొద్దిపాటి వేడితోనే మంటలను జ్వలింపచేస్తాయి. ఫ్లాష్ పాయింట్‌ను దాటిన తరువాత ఈ ఆవిర్లకు ఇగ్నీషన్ సోర్స్ దొరికితే కాలడము మొదలవుతుంది.
- చాలా శానిటైజర్స్‌తోపాటుగా భద్రతా డేటా షీట్(ఎస్.డి.ఎస్.) ఉన్నాయి. దానిపై ప్రమాదాలు, తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ఫ్లాష్ పాయింట్ కూడా వ్రాసి ఉంటాయి.
- ఆల్కహాల్ బేస్డ్ శానిటైజర్‌తో తడిసిన చేతులు, చిన్న నిప్పు కణిక ఉన్నా మంటలను వ్యాపింపచేస్తాయి. కొంత మంది వ్యక్తులలో ఉన్న స్టాటిక్ ఛార్జ్ మండే స్వభావము గల పదార్ధాలను మండించుటకు సరిపోతుంది.
- ఆల్కహాల్ ద్వారా వ్యాపించే మంటలు లేత నీలి రంగులో ఉండడం వలన కంటికి కనపడవు. నీటిని ఉపయోగించి ఇటువంటి చిన్న మంటలను ఆర్పవచ్చు.
- మరికొన్ని శానిటైజర్స్‌లో మిథనాల్ లేదా మిథైల్ ఆల్కహాల్ కలిగి ఉండి, త్వరగా అంటుకునే స్వభావంతో ఉంటాయి. వాటిని వాడకండి. మీ చర్మంపై దుష్ప్రభావాన్ని కలిగిస్తాయి.

1. https://www.fda.gov/drugs/drug-safety-and-availability/fda-updates-hand-sanitizers-methanol

## మీరు ఏమి చెయ్యాలి ?

- మీరు ఆల్కహాల్ బేస్డ్ శానిటైజర్‌ను వాడినప్పుడు మీ చేతులు పూర్తిగా ఆరిన తరువాత మాత్రమే ఏదైనా పనిలోనికి ఉపక్రమించడం వలన మంటల నుండి కాపాడుకొనగలరు.
- హానికరము కాకపోయినప్పటికీ మీ ప్లాంటు నందు అన్ని మెటీరియల్స్ యొక్క ఎస్.డి.ఎస్.ను పూర్తిగా చదవండి.
- ఎస్.డి.ఎస్. పద్ధతి ప్రకారము ఆల్కహాల్ బేస్డ్ హ్యాండ్ శానిటైజర్స్‌ను భద్రపరచండి, వేడి తగలకుండా జాగ్రత్త చర్యలు తీసుకొండి, లేనిచో అగ్ని ప్రమాదం జరగడానికి ఆస్కారం కలదు.
- ఈ సమాచారాన్ని మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తెలపండి, వారు కూడా అటువంటి పరిస్థితులలో జాగ్రత్తగా ఉంటారు.

**అన్ని పదార్ధాలను భద్రతతో ఉపయోగించండి, అవి మిమ్మల్ని భద్రతతో ఉంచినవైనా సరే!**

©AIChE 2020. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.